EDUCATION SPECIAL Advt.Spl.

‘పయనీర్ కాన్సెప్ట్’ ప్రభంజనం


కె.రిషిక (578)


పి.పబిత్ర స్వేయిన్ (576)

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ టీఎన్ జీవోస్ కాలనీ మణికంఠ హిల్స్‌లోని పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో సత్తాచాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులై ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ సంరెడ్డి ప్రమోద్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎస్.ప్రవీణారెడ్డి, డైరెక్టర్ ఎస్.సాకేత్‌రెడ్డిలు అభినందించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషిని వారు ప్రశంసించారు. తమ పాఠశాలలో ఎన్‌సీసీ ఉందని, వేదిక్ మ్యాథ్స్, అబాకస్ బోధిస్తామన్నారు. నర్సరీ నుంచి ఐదవ తరగతి వరకు సీబీఎస్ఈ సిలబస్ ఉందని, 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఐఐటీ ఫౌండేషన్ క్లాసెస్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పాఠశాలకు చెందిన కె.రిషిక(578), పి.పబిత్ర స్వేయిన్(576) మార్కులు సాధించి స్కూల్ టాపర్‌లుగా నిలిచారు. కిదాంబి నిహిత(561), అలోక్ కుశ్వాహ(557), గుర్రం కార్తీక(546), రుద్ర తులసీ భవానీ(543), మాధురి శేరికర్(542), రాజు కుమార్(537), పి.శ్రీనైతిక్(536), ప్రశాంత్ తివారీ(535) మార్కులు సాధించారు.

వాసవీ మాత ఆలయ నిర్మాణానికి సహకరిస్తా

బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి

మణికొండ: మణికొండలో వెయ్యి గజాల స్థలంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ మాత దేవాలయాన్ని నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి.కార్తీక్‌రెడ్డి అన్నారు. ఆర్యవైశ్య ఆఫీసర్, ప్రొఫెషనల్ అసోసియేషన్(ఆవోపా) జిల్లా అధ్యక్షుడు బి.శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు జి.శ్రవంతిల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం మణికొండ మున్సిపాలిటీ కేంద్రంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... గతంలో రాజేంద్రనగర్‌లో అమ్మవారి దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ కల్వ సుజాత మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి రాబోయే రోజుల్లో మణికొండలో వాసవీ మాత ఆలయ నిర్మాణానికి స్థలం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి నియోజకవర్గంలో అమ్మవారి ఆలయం నిర్మించాలనే సంకల్పంతో పని చేస్తున్నామన్నారు. మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్, వ్యాపారవేత్త జి.సుధాకర్‌గుప్తా, ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శంకర్, బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు డి.సీతారాం, ఆవోపా రాష్ట్ర కార్యవర్గ నాయకులు పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు సత్కారం

రాజేంద్రనగర్: శివరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌సీ టాపర్స్‌ను ఉపాధ్యాయులు శనివారం మధ్యాహ్నం ఘనంగా సన్మానించారు. ఈ సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన శివరాంపల్లి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో అత్యధికంగా వచ్చిన ఆదిత్య కుమార్ 535 మార్కులు, అర్చన 518 మార్కులు, వైష్ణవి 517 మార్కులు వచ్చాయి. వీరిని ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత, పాఠశాల హెచ్ఎం కిషన్, ఉపాధ్యాయులు సరళమ్మ, సుదర్శన్, ప్రమీద తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు ప్రాధాన్యం



- ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ వెల్లడించారు. శనివారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ఆయన కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్‌తో కలిసి ప్రారంభించారు. సర్వారెడ్డి జాక్షన్, శివరాంపల్లి వద్ద రూ. 15.80 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు, ఉప్పర్‌పల్లిలో రూ. 10.50 లక్షలతో అయ్యప్ప స్వామి టెంపుల్‌కు అప్రూచ్ రోడ్డు పనులు, రూ. 38 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్, రాజేంద్రనగర్, శాస్త్రీపురం, సులేమాన్‌నగర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల పరిధిలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఆయా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తయ్యే చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. గుడిమల్కాపూర్ వ్యవసాయ కమిటీ చైర్మన్ బండారి శంకర్, రాజేంద్రనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

శివసాయినగర్, తిరుమలహిల్స్ కాలనీల అభివృద్ధికి 1.30 కోట్లు

బండ్లగూడ: అభివృద్ధి పనులకు ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేయిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివసాయినగర్, తిరుమల హిల్స్ కాలనీలో రూ. 1.30 కోట్లతో మంజూరైన పనుల కాపీని అందించారు. ఇటీవలి కాలంలో బీసీ రిజర్వేషన్ కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కాలనీల వాసులు అందరూ ప్రశంసిస్తూ సన్మానించారు.

సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి

బండ్లగూడ: ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ పేదలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. శ్రమశక్తి అవార్డు గ్రహీత బండ్లగూడ కార్పొరేషన్ ధాత్రి కాలనీకి చెందిన కొండ ఆనంద్ రెడ్డిని శనివారం ప్రకాశ్‌గౌడ్ ఘనంగా సత్కరించారు.

విద్యార్థులకు దిక్సూచి విజ్ఞాన్ డిగ్రీ కళాశాల



శంషాబాద్: రెండు దశాబ్దాలుగా నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు సేవాదృక్పథంతో ఉన్నత విద్యనందిస్తోన్న విజ్ఞాన్ విద్యాసంస్థలకు మరోసారి అత్యుత్తమ గుర్తింపు దక్కింది. శంషాబాద్, అత్తాపూర్, బండ్లగూడలో ఇంటర్, డిగ్రీ కళాశాలలను నిర్వహిసున్న విజ్ఞాన్ విద్యాసంస్థల సేవలకు గుర్తింపుగా ఓ మీడియా సంస్థ ఇటీవల ఉత్తమ డిగ్రీ కళాశాలగా శంషాబాద్ విజ్ఞాన్ కళాశాలను గుర్తించింది. ఈ సందర్భంగా విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ గౌరీసతీష్‌కు శనివారం అవార్డును అందజేసింది. ఉన్నత విద్యామండలి అధికారులు, ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా చైర్మన్ సతీష్ అవార్డును అందుకున్నారు. గ్రామీణ, నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు రెండు దశాబ్దాలుగా విజ్ఞాన్ విద్యాసంస్థలు విద్యలో అందిస్తున్న సేవలు నిరుపమానమని వక్తలు కొనియాడారు. విజ్ఞాన్ సంస్థలు అందిస్తున్న సేవలు మరింత పెరగాలని అభిలషించారు.

రేపటి నుంచి రైతులకు అవగాహన సదస్సులు

శంషాబాద్ రూరల్: వ్యవసాయంలో నూతన సాంకేతిక అంశాలపై రైతులకు సోమవారం నుంచి అవగాహన కల్పించనున్నట్లు మండల వ్యవసాయాధికారి శ్వేత తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడానికి శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 5 నుంచి జూన్ 13 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. వానాకాలం ప్రారంభంలోనే వ్యవసాయ, అనుబంధ రంగాలపై రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. 5న కొత్వాల్‌గూడ, 6న హమీదుల్లానగర్, 12న పోశెట్టిగూడ, 13న కవేలిగూడ, 19న నర్కూడ, 20న రషీద్‌గూడ, 26న రామంజాపూర్, 27న చిన్నగోల్కొండ, జూన్ 3న సంఘీగూడ, 4న కాచారం, 9న రాయన్నగూడ, 10న శంకరాపురం గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.